# మనం

**కృష్ణా / గుంటూరు**

**ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు**

ఆదివారం | 27 | జూలై | 2025 | పేజీలు: 6


## దుర్గ గుడి అధికారులకు లాయర్ సలీం నోటీసులు



దుర్గ గుడి అధికారులకు సంచలన లాయర్ సలీం లీగల్ నోటుసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఆలయంలో ఓ భక్తుడిపైన ఎజైల్ మహిళా సెక్యురిటీ గార్డు దాడి చేయడమే కాకుండా మళ్లీ బాదితుడిపైనే వన్ టౌన్ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసి, బాదితుడి పైన దాడి చేసిన సిసి కెమెరా వీడియోలను సైతం సోషల్ మీడియాలో వైరల్ చేసిన దుర్గ గుడి ఉద్యోగులు, సిబ్బంది వ్యవహారంపైన లాయర్ సలీం ఘాటుగా స్పందించారు.

వివరాలు మెయిన్‌లో...

- విజయవాడ పశ్చిమ, మనం న్యూస్



# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగనివ్వం
- పంటలు మునిగిపోకుండా చర్యలు చేపట్టాలి
- రైతుల ఎవరూ ఆందోళన చెందొద్దు
- మంత్రి కొల్లు రవీంద్ర

3 లో

-మచిలీపట్నం, మనం న్యూస్

వివరాలు మెయిన్ లో



## జీవన స్రవంతిలోకి వస్తే... ఉపాధి అవకాశాలు కల్పిస్తాం

- మావోయిస్టులో లొంగిపోవాలి
- మీమీ కుటుంబాలతో సంతోషంగా ఉండండి
- జనజీవనంలో కలిసి జీవించండి
- ఎపి డిజిపి హరీష్ కుమార్ గుప్తా
- ఎపి డిజిపి ఎదుట లొంగిపోయిన ఇద్దరు సీనియర్ మావోయిస్టు దంపతులు



వివరాలు లోపల పేజీలో...

# తైక్వాండో క్రీడలు శరీరాన్ని దృఢంగా చేస్తాయి

- క్రీడల్లో గెలుపు ఓటములు సహజం
- ఓటమిని గెలుపుకు నాందిగా భావించాలి
- క్రీడలను స్పూర్తిదాయకంగా తీసుకోవాలి
- నేటి యువత క్రీడలను ఆడడం అలవర్చుకోవాలి
- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- తైక్వాండో విజేతలకు పతకాలు ప్రధానం

## శిశు వికాస ప్రగతి సూచికలపై దృష్టిపెట్టండి

- మిషన్ వాత్సల్యను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

2 లో



## ఆర్కే కళాశాలలో కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు




**మచిలీపట్నం, జూలై 26 (మనం న్యూస్):** మచిలీపట్నంలోని ఆర్కే కళాశాలలో కృష్ణాజిల్లా నూతన అధ్యక్షులు తాతినేని శ్రీరామ్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మూడ చైర్మన్ మట్టా ప్రసాద్ హాజరయి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు దేశభక్తి, దేశ భద్రత, దేశం పట్ల అవగాహన ఎంతో అవసరమని అన్నారు. కార్గిల్ యుద్ధం జరిగి నేటికీ 26 సంవత్సరాలు అయిందని అన్నారు. పాకిస్తాన్ సైనికులను తుది ముట్టించి, విజయం సాధించిన మన సైనికులను అభినందిస్తూ, అమరవీరులకు సెల్యూట్ చేస్తూ ప్రసంగం చేశారు. తదుపరి జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించి మాజీ సైనికులకు సన్మానం చేశారు. పెద్ద సంఖ్యలో సైనికులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పంతం వెంకట గజేంద్ర రావు, మాజీ సైనికుల అసోసియేషన్ అధ్యక్షులు గాడెల్లి వసంతరావు, ఆర్కే కళాశాల ప్రిన్సిపాల్ శివ రామకృష్ణ, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## చరిత్ర, సందేశాత్మక చిత్రం హరిహర వీరమల్లు

- జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇంచార్జ్ అక్కల



**ఇబ్రహీంపట్నం, జూలై 26 (మనం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం చరిత్రను తెలియజేస్తూ సందేశాత్మకంగా ఉందని జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి, మైలవరం నియోజకవర్గ ఇంచార్జి అక్కల రామ్మోహన్ (గాంధీ )అన్నారు. కొండపల్లి శివకృష్ణ థియేటర్ వద్ద చిత్రం సక్సెస్ మీట్ ను నాయకులు, కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. సినిమా రంగం చరిత్రలో ఎప్పుడు రాని విధంగా మొదటి రోజు 110 కోట్ల రూపాయలు హరి హర వీర మల్లు సినిమా కలెక్షన్లు సాధించిందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ఆదరణ పొందుతుంటే కొంతమంది కావాలని సినిమాపై అసత్య ప్రచారం చేయడం సరికాదని తెలిపారు. కోహినూరు వజ్రం చరిత్రను ఈ సినిమాలో తెలియజేశారని వివరించారు.

## ఎన్సిసి క్యాడెట్లకు శిక్షణ



**ఉయ్యూరు జులై 26 (మనం న్యూస్):** స్థానిక ఏజీ అండ్ ఎస్ జి సిద్ధార్థ కళాశాలలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని ఎన్సిసి క్యాడేట్లకు పది రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం జరిగింది. శనివారం జరిగిన ముగింపు కార్యక్రమంలో పలువురు ఎన్సిసి అధికారులు పాల్గొని పలు విషయాలలో క్యాడెట్లకు అవగాహన కలిగించారు. కళాశాల స్వర్ణోత్సవం సందర్భంగా 17 డోగ్రా రెజిమెంట్లో సికింద్రాబాద్ లో నేషనల్ క్యాడెట్ కారప్స్ కళాశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 600 మంది విద్యార్థులు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ నుండి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పదిరజులు పాటు జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో జవాన్ల యొక్క జీవనశైలి, వారి కార్యక్రమాలు,దేశభద్రతలో వారు తీసుకోవలసిన జాగ్రత్తలను ఈ కార్యక్రమంలో తెలియజేశారు. ఆపరేషన్ సిందూర్ నిర్వహించడానికి గల కారణాలు మన భారతదేశ జవాన్ల యొక్క పాత్ర వారు సాధించిన విజయాలను ఒక లఘు చిత్రాన్ని కూడా విద్యార్థులకు చూపించడం జరిగిందని అధికారులు తెలిపారు . ఈ కార్యక్రమంలో జవాన్లు వాడే పరికరాలు, యుద్ధంలో వాడిన మిస్త్రుల్స్ వాటి యొక్క ఉపయోగాలను విద్యార్థులకు తెలియజేసామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శివనాథ్ సర్టిఫికెట్లను మరియు మెడల్స్ ను అందించడం జరిగింది .ఈ కార్యక్రమాలో స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ మరియు ఎన్సిసి ఆఫీసర్ శ్రీ రామ్తేజ విద్యార్థులను అభినందించినారు.

## గిరిజన మహిళ లక్ష్మీకి అండగా ఉంటాం



**ఉయ్యూరు జులై 26 (మనం న్యూస్):** స్థానికంగా అట్రాసిటీ గురైన గిరిజన మహిళకు అండగా నిలబడి న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని కుల వివక్ష పోరాట సమితి నాయకులు ప్రకటించారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి చీకటి రాజేష్ మాట్లాడుతూ గత రెండు నెలల క్రిందట లక్ష్మి అనే వంట మహిళ పై చెయ్యని దొంగతనం నేరం అంటగట్టి ఆమెను శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురిచేసిన నగల వ్యాపారస్తుల్ని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దళితులు గిరిజనులపై దాడులు రోజురోజుకి పెరిగాయని అన్నారు . ఎన్ని చట్టాలు ఉన్న గిరిజనులకు, దళితులకు, మైనార్టీలకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. ఉయ్యూరు పట్టణానికి చెందిన లక్ష్మి చేయని దొంగతనం అంట కట్టి ఆ మహిళను అన్ని విధాలుగా వేధించిన నగల వ్యాపారస్తుడు అరెస్టు చేసి జైలుకు పంపించాలని, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఐద్వా మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి కీర్తి అన్నారు. మహిళలు పట్ల చిన్నచూపుతో వ్యవహరిస్తే సహించేది లేదని అన్నారు. మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి రాజేష్ కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు కలపాల రవి, నిమ్మది గోపాల్ లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.


# శిశు వికాస ప్రగతి సూచికలపై దృష్టిపెట్టండి

- మిషన్ వాత్సల్యను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ సెంట్రల్, జూలై 26(మనం న్యూస్):** స్వర్ణాంధ్ర సాకారం దిశగా చేస్తున్న ప్రయాణంలో శిశు వికాస కీలక ప్రగతి సూచికలు (కేపీఐ)పై దృష్టిసారించాలని, ఇందుకు స్వచ్ఛంద సంస్థలు, శిశు సంక్షేమ కమిటీలతో కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులకు సూచించారు. శనివారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన కలెక్టరేట్లో మిషన్ వాత్సల్యపై సమన్వయ సమావేశం జరిగింది. మిషన్ వాత్సల్య లక్ష్యాలు, జిల్లాలో వాటి సాధనలో పురోగతిపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిశు సంరక్షణ చట్టాలు, కుటుంబ ఆధారిత సంరక్షణకు ప్రోత్సాహం, సంస్థాగత మద్దతు, ఆర్థిక సహకారం, శిశు సంరక్షణ పథకాలు తదితరాల అనుసంధానంతో మిషన్ వాత్సల్య అమలుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భావితరాలను మీ చేతిలో పెట్టామని.. వారి సమగ్ర అభివృద్ధికి సమష్టిగా కృషిచేయాలని సూచించారు. ఎత్తుకు తగిన బరువు, పూర్వ ప్రాథమిక విద్య, శారీరక-మానసిక ఆరోగ్యం వంటివాటిపై దృష్టిపెట్టాలని ఇందుకు అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది నిరంతర పర్యవేక్షణ కీలకమన్నారు. నిస్సహాయ స్థితిలో ఉన్న, అవసరాలుగల చిన్నారుల క్షేమం, సంక్షేమం లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిషన్ వాత్సల్యను అమలుచేస్తున్నాయని.. 2023-24 నుంచి 2024-25 వరకు తల్లి లేదా తండ్రి లేని, తల్లిదండ్రులు లేని 18 ఏళ్లలోపు 551 మంది బాలబాలికలకు ఈ పథకం ద్వారా నెలకు రూ. 4 వేలు చొప్పున దాదాపు రూ. 2.73 కోట్లు ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో ఏర్పాటుచేసిన చైల్ వెల్ఫేర్ ప్రొటెక్షన్ కమిటీలు క్రియాశీలంగా పనిచేసేలా చూడాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో బాల్య వివాహాలు, పోక్సో, బాలల హక్కుల చట్టాలపై అవగాహన కార్యక్రమాలను కొనసాగించాలని సూచించారు. జిల్లాలో ఉన్న 16 బాలల సంరక్షణ కేంద్రాలు ద్వారా నాణ్యమైన పారదర్శకమైన సేవలందించాలని, రెస్క్యూ చేసిన బాలబాలికలను జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) యాక్ట్-2015 ప్రకారం చైల్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపరిచి వారి ఆదేశాల మేరకు బాలల సంరక్షణ కేంద్రాల్లో వసతి కల్పించాలని సూచించారు. ప్రతి నెలా సమన్వయ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయడంలోనూ, బడి బయట ఉన్న చిన్నారులను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. ఈ సమావేశంలో ఐసీడీఎస్ పీడీ షేక్ రుక్సానా సుల్తానా బేగం, జువైనెల్ డిపార్ట్మెంట్ సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి, జిల్లా చైల్ వెల్ఫేర్ కమిటీ ఛైర్పర్సన్ సువార్త, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎం.రాజేశ్వరరావు, డీపీవోలు సత్యవతి, జ్యోతి, సీడబ్ల్యూసీ సభ్యులు రవి భార్గవ్, సీడీపీవోలు, డీసీపీయూ సిబ్బంది, పర్యవేక్షకులు, బాలల కేంద్రాల ఇన్చార్జ్లు తదితరులు పాల్గొన్నారు.

## ఐ.టి విభాగం ఆధ్వర్యంలో ఫ్లట్టర్ పై విద్యార్థులకు ముగిసిన ట్రైనింగ్



**మైలవరం జులై 26 మనం న్యూస్:** స్థానిక లకి రెడ్డి బాలి రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో ఎల్ బి ఆర్ సి ఈ ఐటీ విభాగం మూడవ సంవత్సరం విద్యార్థిని విద్యార్థుల కోసం ఆరు రోజుల ఫ్లట్టర్ వర్క్షాప్ ముగిసినది. ఈ వర్క్షాప్లో భాగంగా, డేటా వ్యాలీ రిసోర్స్ పర్సన్ ఎం. రఘువీర్ మరియు వారి బృందం విద్యార్థులకు ఫ్లట్టర్ పరిజ్ఞానాన్ని, వాస్తవ ప్రపంచంలో ఆండ్రాయిడ్, ఐ ఓ ఎస్ మొబైల్ యాప్ల అభివృద్ధికి దానిని ఎలా లోతుగా ఉపయోగించాలో తెలియజేశారు. ఐదు రోజుల పాటు విద్యార్థులకు ఫ్లట్ప సమగ్ర అవగాహన కల్పించారు. వర్క్షాప్ చివరి రోజున, విద్యార్థులను ఆరోగ్యం హెల్త్, విద్య ఎడ్యుకేషన్, పరిశ్రమ ఇండస్ట్రీ మరియు సాంకేతికత టెక్నాలజీ అనే నాలుగు ప్రధాన బృందాలుగా విభజించారు. ఈ నాలుగు బృందాలకు అనుగుణంగా, విద్యార్థుల నుండి మొత్తం 28 గ్రూపులను ఏర్పాటు చేసి హ్యాకథాన్ నిర్వహించారు. ఈ హ్యాకథాన్లో ఉత్తమ ప్రాజెక్టులకు మొదటి, రెండవ మరియు మూడవ బహుమతులుగా జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఐటీ విభాగాధిపతి డి. రత్న కిషోర్ మాట్లాడుతూ, 'ఈ వర్క్షాప్ను నిర్వహించడానికి అవకాశం లభించినందుకు మరియు మా విద్యార్థులకు ఫ్లట్టర్ టెక్నాలజీపై మంచి పట్టు సాధించడానికి వ్యాలీ సంస్థ ఎంతగానో సహకారం అందిచింది అని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో నిరంతరం సహాయ సహకారాలు అందించిన వర్క్షాప్ కోఆర్డినేటర్లు ఎం. విజయ్ కుమార్, డి. విజయశ్రీ, మరియు కె. రాజశేఖర్ కి నా ప్రత్యేక కృతజ్ఞతలు' అని తెలిపారు.

# పేద విద్యార్థులకు ఐఐటి అవకాశం అందించిన ఘనత వై ఎస్ రాజశేఖర్ రెడ్డి దే

- ఐఐటి సాధించిన విద్యార్థినిని అభినందించిన నియోజకవర్గఇంచార్జి తన్నీరు నాగేశ్వరరావు




**జగ్గయ్యపేట, జులై 26 మనం న్యూస్:** పేద విద్యార్థులకు సైతం ఐఐటి చదివే అవకాశాన్ని అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి దే నని జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. ఇటీవల ప్రకటించిన ఐ ఐ ఐ టి2025-26 ప్రవేశఫలితాలలోఎన్ సి సి కోట లో ఒంగోలు క్యాంపస్ఐ ఐ టి సీటు సాధించిన విజ్ఞాన్ స్కూల్ విద్యార్థినిఅంభోజిస్పందన ను శనివారం విజ్ఞాన్ స్కూల్ లో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ జగ్గయ్యపేట నియోజకవర్గఇంచార్జి త న్నీరు నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని అభినందించారు. ఈ సందర్భంగా తన్నీరు మాట్లాడుతూపేద, మధ్యతరగతి వర్గాలు ఐఐఐ టి ద్వారా ఉన్నత స్థానాలకు ఎదిగే అవకాశం దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రవేశపెట్టారని ఈ అవకాశాన్నిప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తన్నీరు నాగేశ్వరరావు కోరారు. తమ విజ్ఞాన్ విద్యార్థినిఅంబోజిస్పందనపేద కుటుంబంలో జన్మించినప్పటికీ కష్టపడి చదివి ఈ ఘనత సాధించిందని, దానికి తోడు తమ పాఠశాల ఉన్న ఎన్సిసి మరింత తోడ్పడిందని,ఇకముందు కూడా అదే పట్టుదల కలిగి ఉన్నత శిఖరాలకు చేరాలని, తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలనికోరుతున్నాననితెలిపారు. ఈ సందర్భంగా ఈ ఘనత సాధించిన స్పందన ను మెమెంటో, శాలువాతో సత్కరించటం జరిగింది. స్కూల్ డైరెక్టర్ శ్రీమతి తన్నీరు సుధారాణి మాట్లాడుతూ ఐ ఐ ఐ టి స్థాపించిన నాటి నుండి ప్రతి సంవత్సరంక్రమం తప్పకుండా తమ పాఠశాలవిద్యార్థులుఐ ఐ టిసీట్లు సాధిస్తున్నారని, ఇప్పటి వరకుమరే ఇతర విద్యా సంస్థ సాధించనన్ని ఐ ఐ ఐ టిసీట్లు తమ పాఠశాల సాధించటం తమకెంతో గర్వకారణమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అలెక్స్ జోసఫ్, ఎన్సిసి ఆఫీసర్ పి.శ్రీనివాసరెడ్డి, ఎన్సిసికేర్ టేకర్ కె.గురవయ్య ఇతర ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# రిటైర్డ్ పి డి శౌంఠి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేటజులై 26 మనం న్యూస్:** జగ్గయ్యపేట పట్టణం లోని ఎస్ జి ఎస్ కాలేజీ రిటైర్డ్ పి డి శౌంఠి వెంకటేశ్వరరావు ఇటీవల మరణించారన్న విషయం తెలిసి న జనసేన పార్టీ జిల్లాఅధ్యక్షులు సామినేని ఉదయభాను వారి స్వగృహమునకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, వెంకటేశ్వరరావు చిత్రపటం వద్ద నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు , కౌన్సిలర్ కొలగాని రాము , మాజీ కౌన్సిలర్ శేషం ప్రసాద్ పాల్గొన్నారు.




## ఇంజినీరింగ్ విద్యార్థికి రూ.10వేల ఆర్థిక సహకారం అందించిన మానవత



**హనుమాన్ జంక్షన్ , జూలై 26 ( మనం న్యూస్):** హనుమాన్ జంక్షన్ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో నెలవారి సమావేశము శనివారం జరిగినది. ఈ సమావేశంలో సభ్యత్వములపై చర్చించారు. ఇప్పటి వరకు 1500 సభ్యత్వాలు పూర్తిచేసి 1200 సభ్యత్వాలు బ్యాంకులో వేయటం జరిగినదన్నారు. ఆగస్టు నెల ఆఖరికి 2000 సభ్యత్వాలు పూర్తి చే యాలని తీర్మానించడం జరిగినది. గత నెల ఖర్చులను ఆమోదించారు. ఆగస్టు నెలలో చేయవలసిన కార్యక్రమాల గురించి చర్చించారు. ఈ సమావేశంలో హైదరాబాద్ విఎన్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో మూడో సంవత్సరం చదువుతున్న పర్వతనేని షణ్ముఖ సాయి ఆదిత్య విద్యార్థికి 10,100 ఆర్థిక సహకారం అందించారు. ఈ విద్యార్థి గత రెండు సంవత్సరములు కూడా ఇంతే మొత్తం అందించడమైనది ఈ సమావేశం లో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు , బాణాల నరసింహారావు, పాబోలు గణేష్ బాబు, గంటా ఇందిరా దేవి, జిల్లా కార్యదర్శి జాన్యావుల వీర వెంకట సత్యనారాయణ, కొట్నాని రామచంద్రరావు, మరీదు వెంకటస్వామి, నారగాని ,కొండలరావు , గంటా సత్యన్నారాయణ, కూరెళ్ల సుబ్బాచారి, చెక్కా సుబ్బారావు, వడ్డి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎం పి వల్లభనేని బాలశౌరి కి కృతజ్ఞతలు తెలిపిన వేలేరు గ్రామస్తులు



**హనుమాన్ జంక్షన్, జూలై 26 ( మనం న్యూస్ ):** ఏలూరు రైల్వే లైన్లో వేలేరు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణంనకు రూ 52.45 కోట్లు మంజూరు చేయించినందుకు మచిలీపట్నం ఎంపీ బాలశౌరి కి గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు కి వేలేరు చుట్టుపట్ల గ్రామప్రజలు శుక్రవారం రాత్రి విజయవాడ లో ఎం. పి, బాలశౌరిని కలసి సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతు కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ వేలేరు గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా మూసివేసిన రైల్వే గేటు నెంబర్ ఎల్ సి 334 ప్రక్కనే (ఖ . ఆ) అండర్ పాస్ రోడ్డు నిర్మిస్తామని చెప్పి ఎనిమిది సంవత్సరాలు అయినను పనులు ప్రారంభించలేదన్నారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి లో రైల్వే శాఖ ఆర్ అండ్ బి శాఖ మరియు ఇతర శాఖల వారితో కలిసి కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఇన్స్పెక్షన్ చేసినా రోడ్డు పనులు ఇంకా ప్రారంభించలేదన్నారు. వేలేరు గ్రామంలో నిర్మించి ఉన్న ఆర్వోబి పైన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయించవలసిందిగా ఎంపీ ని కోరారు.అలాగే గ్రామ అవసరాల కొరకు కమ్యూనిటీ హాలు నిర్మాణంనకు తగిన నిధులు మంజూరు చేయవలసిందిగా కోరడం తోతగిన నిధులు మంజూరు చేస్తానని ఎంపి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిల్క్ సొసైటీ అధ్యక్షులు దోనవల్లి రామారావు , బాపులపాడు జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు భూక్య సమీర్ నాయక్ , సొసైటీ అధ్యక్షులు ఆవిర్నేని భవాని శంకర్ ,రాష్ట్ర ఎస్టీ సెల్ బాణావతుల స్వామి మాజీ ఎంపీటీసీ గోళ్ళ శివ నాగమల్లేశ్వరరావు, కార్యదర్శి అంగడాల సీతారామస్వామి , పోలగాని విజయ్ కుమార్ యువత షేక్ గౌస్ షేక్ నాగూర్ బుర్రె బసవరాజు చౌటపల్లి దేవా తదితరులు పాల్గొన్నారు.

# ములగపాటి బాబు మృతి టిడిపికి తీరని లోటు

- బాబు భౌతికాయానికి నివాళులర్పించిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)



**ఎం.కొండూరు, జూలై 26 (మనం న్యూస్):** తెలుగుదేశం పార్టీ కార్యకర్త ములగపాటి బాబు (32) మృతి పార్టీకి తీరని లోటని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. చీమలపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో నివాసం ఉండే ములగపాటి బాబు జ్వరంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. బాబు భౌతిక కాయం పై ఎంపీ కేశినేని శివనాథ్ తెలుగుదేశం పార్టీ జెండాను కప్పి ఘన నివాళుల అర్పించారు. ములగపాటి బాబు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియపర్చారు. మట్టి ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయాల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ బాబు టీడీపీ కి చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. బాబు కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందని తెలిపారు.

## ఆకునూరులో ఉచిత కంటి, పంటి వైద్య శిబిరం



**ఉయ్యూరు జులై 26 (మనం న్యూస్):** శనివారం మండలం లోని ఆకునూరు గ్రామం నందు రోటరీ క్లబ్ ఆఫ్ ఉయ్యూరు వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.కంటి, దంతా పరీక్షలు మరియు సాధారణ వైద్య సేవలు, బీపీ, షుగర్ పరీక్షలు 170 మంది పాఠశాల విద్యార్థులు మరియు గ్రామస్తులకు నిర్వహించి అర్హులైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని క్లబ్ అధ్యక్షులు నాగ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ కంటి వైద్యశాల వైద్యులతో పాటు పలువురు వైద్య సిబ్బంది వైద్యశాల మేనేజర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జంక్షన్ ట్రైనీ ఎస్ ఐ గా ఎన్. ప్రశాంతి



**హనుమాన్ జంక్షన్, జూలై 26 ( మనం న్యూస్):** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం టి. వెంకటాపురం గ్రామానికి చెందిన ఎన్. ప్రశాంతి పోలీస్ శాఖలో లో ఎంపికై ఇటీవల ట్రైనీ ఎస్ .ఐ, నియమితులయ్యారు. ఈ మేరకు కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ గా ప్రభుత్వం ఆమెను నియమించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్ లో చేరాలని చిన్నతనం లోనే భావించిన తాను అనంతపురం లో పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ లో శిక్షణ పూర్తిచేసుకొని గ్రేహౌండ్స్ లో విశాఖపట్నం లో ట్రైనింగ్ పూర్తి చేసుకున్నానని ఆమె చెప్పారు. హనుమాన్ జంక్షన్ ఎస్. ఐ, ల నేతృత్వంలో సురేష్ , లక్ష్మీ నరసింహమూర్తి పర్యవేక్షణలో విధులు నిర్వహిస్తున్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**మచిలీపట్నం, జులై 26 (మనం న్యూస్):** రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆదుకోవడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, గుండేరు డ్రైన్ వలన పంట పొలాలు మునిగిపోకుండా వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులు కొల్లు రవీంద్ర ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం మంత్రివర్యులు మచిలీపట్నం మండలంలోని చిన్నాపురం గ్రామంలోని గుండేరు డ్రైన్ లో జెసిబి తో గుర్రపు డెక్క తొలగించే కార్యక్రమాన్ని పరిశీలించారు. పలువురు చిన్నాపురం గ్రామ రైతులు మంత్రి వద్దకు వచ్చి మాట్లాడుతూ గుండేరు డ్రైన్ పై ఉన్న పాత వంతెనను పూర్తిగా తొలగించ లేదని, కొత్త వంతెన కింద క్రాస్ బండలు అలాగే ఉన్నాయని, గుర్రపు డెక్క తొలగించకపోవడం వలన పై నుండి వచ్చే వరద నీరు సరిగా ప్రవహించడం లేదని, గతంలో వరదలు వచ్చి చుట్టుపక్కల గల పంట పొలాలు మునిగిపోయి నష్టపోయామని మంత్రి దృష్టికి తీసుకుని వచ్చారు. అనంతరం మంత్రివర్యులు వెంటనే స్పందించి మాట్లాడుతూ రైతులు ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమని, పాత మంతెనను తొలగించేందుకు 25 లక్షల రూపాయలు ఇదివరకే మంజూరు చేశామని, ఆ నిధులతో దానిని తొలగించేందుకు వెంటనే తగిన చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగానే క్రేన్ వచ్చి వెళ్లిందని రైతులకు వివరించారు.ప్రధాన వంతెన కింద ఉన్న క్రాస్ బండలు కూడా తొలగించేందుకు ఎంత ఖర్చవుతుందో అంచనాలు రూపొందించాలని మంత్రి డ్రైనేజీ ఇంజనీర్లకు సూచించారు. ఆ క్రాస్ బండలు తొలగించేందుకు దాదాపు 10 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని ఇంజనీర్లు మంత్రికి వివరించారు. గుండు పాలెం, చిన్నాపురం, చిన్న యాదర పెద్ద యాదర గ్రామాల్లో ఉన్న డ్రైన్ లలో ఈ సంవత్సరం రెండుసార్లు పూడికలు, గుర్రపుడెక్కలు తొలగించేందుకు ప్రభుత్వం 42 లక్షల రూపాయలను మంజూరు చేసిందని, ప్రస్తుతం 9 లక్షల రూపాయల వ్యయంతో చిన్నాపురం గుండేరు డ్రైన్ లో పూడికలు, గుర్రపు డెక్కలు తొలగింపు కార్యక్రమం చేపట్టామణి డ్రైనేజీ ఇంజనీర్ మంత్రికి వివరించారు. తదనంతరం మంత్రివర్యులు గుండేరు డ్రైన్ పై ఉన్న కొత్త వంతెన కింద ఉన్న క్రాస్ బండలు తొలగింపుకు తక్షణమే అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేసుకుని తన వద్దకు రావాలని ఇంజనీర్లకు సూచించారు. ఈ పర్యటనలో మంత్రి వెంట మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, జలవనరుల శాఖ కేసి డివిజన్ ఈఈ రవికిరణ్, డి ఈ అపర్ణ, డ్రైనేజీ డిఈ జె.బి. నాయక్, ఏఈలు నజ్మారాణి, హరీష్ మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, చిన్నాపురం సర్పంచ్ కాగిత గోపాలరావు, కోన నీటి సంఘం అధ్యక్షులు కేశన రమేష్ బాబు, చిన్నాపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు పినిశెట్టి నిరంజన్ రావు పలువురు గ్రామ రైతులు పాల్గొన్నారు.



## ఐటిడిపి ప్రధానకార్యదర్శి భుక్యా లీలాకుమార్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ

**ఎ.కొండూరు, జూలై 26 (మనం న్యూస్) :** కుమ్మరికుంట్ల తండాలో ఇటీవల మరణించిన టిడిపి సీనియర్ నాయకులు భుక్యా బుజ్జి కుటుంబ సభ్యులను ఎంపీ కేశినేని శివనాథ్ శనివారం పరామర్శించారు. కుమ్మరికుంట్ల ఐటిడిపి ప్రధానకార్యదర్శిగా పనిచేస్తున్న బుజ్జి తనయుడు భుక్యా లీలాకుమార్ తో పాటు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. భుక్యా బుజ్జి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా వుంటుందని ఎంపీ కేశినేని శివనాథ్ భరోసా ఇచ్చారు.



## కుక్కడపు నాగేశ్వరరావు కు ఎంపీ కేశినేని పరామర్శ



**విసన్నపేట, జూలై 26 (మనం న్యూస్):** తిరువూరు వ్యవసాయం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కుక్కడపు నాగేశ్వరరావును విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పరామర్శించారు. ఇటీవల కుక్కడపు నాగేశ్వరరావు తల్లి సుశీలదేవి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎంపి కేశినేని శివనాథ్ విసన్నపేట పట్టణంలోని కుక్కడపు నాగేశ్వరరావు నివసానికి శనివారం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తో కలిసి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియపర్చారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు రాయల సుబ్బారావు, టిడిపి నాయకులు కంభంపాటి బద్రి, అనుమోలు శివబాలాజీ, నాళ్ళా సురేంద్ర,గుడిమెట్ల రాము, నాగుబండి సత్యం, గరిమెళ్ళ లోకేష్,కుక్కడపు రాము, వెంపాటి వేమన, మురుగుల ప్రసాద్, సాంబారు నాగలక్ష్మి, బిజెపి నాయకులు గంగిశెట్టి మధు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం.ఆర్.ఎఫ్ సాయం వేలమంది ప్రాణాలు కాపాడింది

- **మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ**

**మచిలీపట్నం,జులై 26(మనం న్యూస్):** అత్యవసర వైద్య చికిత్సలు అవసరమైన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం ఎంతగానో ఉపయోగపడుతోందని, ఇప్పటికే వేలమంది ప్రాణాలు కాపాడిందని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్,కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ తెలిపారు. శనివారం కానూరు సచివాలయంలో ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కుల్ని ఆయన లబ్ధిదారులకు అందించారు. ముగ్గురు లబ్ధిదారులకు రూ.1.22 లక్షల విలువైన చెక్కుల్ని స్వయంగా అందచేసిన గోపు సత్యనారాయణ లబ్ధిదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనారోగ్య సమస్యలు... తీవ్రమైన జబ్బులు... ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న లక్షలాది పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం.ఆర్.ఎఫ్) సాయం కొత్త వెలుగులు నింపుతోందని ఆయన చెప్పారు. ఆర్థిక స్తోమత లేని పేద కుటుంబాల్లోని వారికి కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా ఖరీదైన వైద్యసేవలు అందిస్తున్న కూటమిప్రభుత్వంపై ప్రజలు చెక్కుచెదరని విశ్వాసంతో ఉండాలని గోపు సూచించారు. చంద్రబాబు ఆపత్కాలంలో సదా ప్రజలవెన్నంటి నిలుస్తున్నారని, అటువంటి నాయకుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం నిజంగా మనందరికి వరమనే వాస్తవాన్ని అందరూ గ్రహించాలన్నారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ దివి మహేష్, పీత రాము, బొమ్మిడి ఏడుకొండలు, గోపు వెంకటరమణ, బోలిశెట్టి నాని, మోపిదేవి కృష్ణ, మోకా రాజు , తదితర పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




## హరిహర వీరమల్లు చిత్రంపై అసత్య ప్రచారాన్ని ఖండించిన జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు



**మచిలీపట్నం, జూలై 26 (మనం న్యూస్):** చరిత్ర, సందేశాత్మక చిత్రం హరిహర వీరమల్లు అని మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం చరిత్రను తెలియజేస్తూ సందేశాత్మకంగా ఉందని గడ్డంరాజు పేర్కొన్నారు. సినిమా రంగం చరిత్రలో ఎప్పుడు రాని విధంగా మొదటి రోజు 110 కోట్ల రూపాయలు హరి హర వీర మల్లు సినిమా కలెక్షన్లు సాధించిందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ఆదరణ పొందుతుంటే కొంతమంది కావాలని సినిమాపై అసత్య ప్రచారం చేయడం సరికాదని తెలిపారు. కోహినూరు వజ్రం చరిత్రను ఈ సినిమాలో తెలియజేశారని గడ్డంరాజు అన్నారు. పవన్ కళ్యాణ్ సినిమాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని పేద ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి అందజేస్తూ, కలియుగ దాన కర్ణుడిగా పవన్ కళ్యాణ్ కీర్తి గడించారని అన్నారు. పవన్ ళ్యాణ్ సినిమాలను చూడడమంటే పేద ప్రజల సంక్షేమం కొరకు మన వంతు సహకారం అందించడమేనని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా పంచాయతీరాజ్ శాఖ ద్వారా కేంద్ర రాష్ట్ర నిధులతో తనదైన శైలిలో గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని రాబోయే రోజుల్లో పవన్ కళ్యాణ్ సినీ నిర్మాణ రంగంలో అడుగు పెట్టబోతున్నారని, పవన్ కళ్యాణ్ బ్యానర్స్ పై మరిన్ని సందేశాత్మక చారిత్రాత్మకమైన సినిమాలు నిర్మించి తద్వారా వచ్చే ఆదాయాలను సమాజ అభివృద్ధికి ఖర్చు చేస్తానని పవన్ కళ్యాణ్ పేర్కొనటం వారి మానవత్వానికి నిదర్శనమని గడ్డంరాజు తెలిపారు.

## నగర సమగ్రాభివృద్ధిలో ఎన్ఆర్వీలు భాగస్వాములుకండి



- **ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్. జి.లక్ష్మీశ**


**విజయవాడ సెంట్రల్ జూలై 26(మనం న్యూస్):** రాష్ట్ర నవ్య రాజధాని అమరావతికి గేట్ వే నగరమైన విజయవాడ సమగ్రాభివృద్ధిలో ఎన్ఆర్వీలు (నాన్ రెసిడెంట్ విజయవాడయన్స్ - ఎన్ ఆర్ వియాన్స్) భాగస్వాములు కావాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.శనివారం కలెక్టరేట్లో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఎన్ఆర్వీలతో పాటు పీబీ సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఆరట్స్ అండ్ సైన్సెస్ అలుమ్ని అసోసియేషన్ ప్రతినిధులతో విజయవాడ నగర అభివృద్ధి, పీ4 విధానంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సాహిత్య, పర్యాటక కేంద్రంగా విరాజిల్లిన విజయవాడకు కొత్త వైభవం తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోందని, గౌరవ ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా వైబ్రెంట్ విజయవాడకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. కనకదుర్గమ్మ ఆలయం, ప్రకృతి సోయగాల కృష్ణానదీతీరం, భవానీ ద్వీపం తదితరాలతో పాటు ఎన్నో చారిత్రక, వారసత్వ సంపదకు నెలవుగా ఉన్న విజయవాడ అభివృద్ధికి అందరి సలహాలు సూచనలతో ముందుకెళ్తున్నామన్నారు. ఈ క్రమంలోనే వివిధ భాగస్వామ్య పక్షాలతో నిరంతరం సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. నగరానికి ఓ బ్రాండ్ తీసుకొచ్చేలా కృషిచేస్తున్నామని.. బ్రాండ్ టైటిల్, ట్యాగ్లైన్ కోసం ఇప్పటికే ఔత్సాహికుల నుంచి ఎంట్రీలు ఆహ్వానించామన్నారు. నగరం ఎంటర్ప్రెన్యూర్ల నిలయమని.. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను పెద్దఎత్తున ప్రోత్సహించేందుకు కృషిచేస్తున్నామని.. ముఖ్యంగా సేవారంగంలో వృద్ధికి పుష్కల అవకాశాలున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా యువతో నైపుణ్యాల వృద్ధికి, ఉపాధి సృష్టికి, ఉద్యోగాల కల్పనపై ప్రత్యేకంగా దృష్టిసారించామన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రజల ఆరోగ్య భద్రత లక్ష్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని పటిష్టంగా అమలుచేస్తున్నామని.. క్లీన్ ఎయిర్ ప్రాజెక్టులను కూడా చేపట్టినట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

### మార్గదర్శులుగా ముందుకు రావాలి:

2029 నాటికి పేదరికాన్ని సమాజం నుంచి దూరం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా పీ4 విధానాన్ని తెచ్చినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమాజంలో పైనున్న పది శాతం మంది సమాజంలోని అట్టడుగున ఉన్న 20 శాతం కుటుంబాలను అన్ని విధాలా పైకి తీసుకొచ్చేందుకు పీ4 విధానాన్ని తీసుకురావడం జరిగిందని.. జిల్లాలో 86,398 బంగారు కుటుంబాలను గుర్తించామని.. ఇప్పటికే 3,897 మంది మార్గదర్శులుగా ముందుకొచ్చారని, 30,617 కుటుంబాలను దత్తత తీసుకున్నారన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది ముందుకురావాల్సిన అవసరముందని పేర్కొన్నారు. బంగారు కుటుంబాల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, స్వయం ఉపాధి, ఆరోగ్య అవసరాలు వంటివాటి విషయంలో మార్గదర్శులు చేయూతనిచ్చి, పేదరికం నుంచి బయటపడేలా చేస్తారని.. ఎన్ఆర్వీలతో పాటు పీబీ సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఆరట్స్ అండ్ సైన్సెస్ అలుమ్ని అసోసియేషన్ కూడా బంగారు కుటుంబాలకు మార్గదర్శులుగా ముందుకురావాలని కోరారు. దీనిపై స్పందించిన ఎన్నార్వీలు, అలుమ్ని అసోసియేషన్ ప్రతినిధులు తమ జీవితాలకు మార్గం చూపిన విజయవాడ అభివృద్ధితో పాటు పీ4 విధానంలో భాగమవుతామని పేర్కొన్నారు. ఎన్ఆర్వీలు పి.సురేష్, వై.మణిధర్, హర్షసాయితో పాటు పీబీ సిద్ధార్థ కళాశాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ప్రతినిధులు స్వరూప్, ఎ.ప్రశాంత్ చౌదరి, జీవిస్సీ బోస్, సుమబిందు అట్లూరి పాల్గొన్నారు.

## చైర్మన్ ఇలాకాలో కలకలం రేపుతున్న శిలాఫలం

**ఉయ్యూరు జులై 26 (మనం న్యూస్):** ఉయ్యూరు మున్సిపాలిటీ పరిధిలో, సాక్షాత్తు మున్సిపల్ చైర్మన్ వార్డులో వెలసిన ఓ శిలాఫలకం కలకలం రేపుతోంది. స్థానికేజీకే నగర్ శివారులోని నగర పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం కింద పని చేసినట్లు శిలాఫలకం వెలిసింది. తోట్లవల్లూరు మండలం గరికపర్రు గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలపచే ఈ పని నిర్వహించినట్లు ఆ ఫల్కంల్లో పేర్కొన్నారు. పట్టణ శివారు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ పనులు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద 174 రోజులు గాను రు.48,816 ల అంచనాతో చేపట్టిన ఈ పనులు 2024 జులై 8న ప్రారంభించి 90 రోజుల్లో పూర్తిచేసి కూలీలకు ఒక్కొక్కరికి రూ 260 రూపాయలు చొప్పున రూ 23,672లు, సామాగ్రికి రు.1500లు మొత్తంగా రు. 25,272 వచ్చినట్లు ఆ పలకపై పేర్కొన్నారు. కాగా ఇటీవల గరికపర్రు గ్రామానికి సందర్శించిన కేంద్ర బృందం రాక సందర్భంగా ఇలాంటి శిలాఫలకాలను గ్రామంలో పలుచోట్ల ఏర్పాటు చేశారు. ఇక్కడ సమస్య మున్సిపాలిటీ పరిధిలో ఉపాధి హామీ పథకం అమలవుతుందా? పక్క గ్రామస్తులు పట్టణ పరిధిలో ఈ పనులు చేపట్టొచ్చా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ పని కూడా చైర్మన్ సొంత వార్డులో జరగటం పథక అమలు తీరుకు, అధికారుల పనితీరుకు నిదర్శనంగా నిలుస్తోందని ఆరోపణలు వస్తున్నాయి. అయితే తమ గ్రామానికి చెందిన రైతుల వ్యవసాయ భూములు అక్కడ ఉండటంవల్ల ఈ పనులు చేశామని ఉపాధి హామీ కూలీలు చెప్పారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తమ పరిధిలో జరిగిన ఈ పనికి వెచ్చించిన ప్రజా సొమ్మును తిరిగి ప్రభుత్వ ఖజానాకు జమ చేసుకునేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు



## క్రీడా పోటీలు యువతకు క్రీడా స్ఫూర్తి నింపటంతోపాటు మార్గనిర్దేశం చేస్తాయి

- **తైక్వాండో విజేతలకు పతకాలు ప్రధానం చేసిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**



**విజయవాడ సెంట్రల్, జూలై 26 (మనం న్యూస్):** తైక్వాండో వంటి క్రీడలు శరీరాన్ని దృఢంగా చేస్తాయి. క్రీడా పోటీలు యువతలో క్రీడా స్ఫూర్తిని నింపటంతోపాటు మార్గ నిర్దేశం చేస్తాయని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. నగరంలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో 10వ జాతీయ ఓపెన్ తైక్వాండో ఛాంపియన్షిప్ - 2025 పోటీలు ఈ నెల25వ తేదీ నుంచి 27 వరకు 3 రోజుల పాటు జరగనున్నాయి. శనివారం జరిగిన పోటీల్లో గెలిచిన విజేతలకు బహుమతులు ప్రధానం చేసేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ ముఖ్యఅతిధిగా హాజరైయ్యారు. ఆసక్తిగా పోటీలను తిలకించారు. ఈ పోటీల్లో శ్రీమహా బంగారుపతకం, దిల్సీ రాజ్ వెండి పతకం, శ్రీ ఆధ్య రజత పతకం, రోహిత్ బంగారు పతకం, జెసిన్ భవానీ వెండి పతకం, సుహాస్ రజత పతకం, సీనియర్ విభాగంలో క్రాంతి బంగారు పతకం, శ్యామ్ రజత పతకం సాధించారు. వీరందరూ ఎంపీ కేశినేని శివనాథ్ చేతుల మీదుగా పతకాలు అందుకున్నారు.

## నగర నడిబొడ్డున నూతనంగా ప్రారంభించబడిన జ్యువెలరీ షోరూం



**విజయవాడ సెంట్రల్, జులై 26 (మనం న్యూస్):** విజయవాడ నగరంలో నూతనంగా జువెలరీ షాప్ ప్రారంభోత్సవం జరిగింది ప్రారంభోత్సవ కార్యక్రమం సినీనటి తేజస్వి మడివాడ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ షో రూమ్ లో తేజస్వి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మహిళలకు డైమండ్స్ అంటే మక్కువ ఎక్కువని, అలాంటి డైమెండ్స్ ఆభరణాలను ఎకోలేక్స్ జువెలరీ విజయవాడ ప్రజలకు అందిస్తుందని ప్రముఖ సినీనటి తేజస్వి మడివాడ తెలిపారు. ఏకొలెక్సు జువెల్స్ షో రూమ్ ఆనందంగా ఉందన్నారు. మహిళలకు నగలన్న, ఆభరణాలన్న మక్కువ ఎక్కువ అని అలాంటి మహిళల కోసం వివిధ రకాల డిజైన్లతో ఈ షో రూమ్ లు ఆభరణాలు లభిస్తాయని చెప్పారు. విజయవాడ ప్రజలు ఈ షో రూమ్ ను సందర్శించే వినియోగించి ఆదరించాలని ఆమె కోరారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు

**ఇబ్రహీంపట్నం, జూలై 26 (మనం న్యూస్):** మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు ఆదేశాల మేరకు శనివారం నాడు 28వ, 29వ వార్డు, 164వ బూత్ లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొండపల్లి మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధి గురించి, ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించారు. రాబోయే కాలంలో మరిన్ని పథకాలు అందుబాటులోకి తీసుకొస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోయూనిట్ ఇంచార్జ్ షేక్ ఖాజా,28వ మున్సిపల్ వార్డు అధ్యక్షులు, బూత్ కన్వీనర్ ఫర్హాన్, కో కన్వీనర్ బండి విజయ్ కుమార్, 26వ వార్డు అధ్యక్షులు కోట్ల రాజు, కార్యదర్శి వేముల శ్రీనివాసరావు, పిఎసిఎస్ సభ్యులు రాగా జమలయ్య, బాచిన వెంకన్న చౌదరి, షేక్ గౌస్ పాల్గొన్నారు.



## సిపిఎం నేతలపైన ఆందోళన కేసు కొట్టివేత

- **సిహెచ్ బాబురావు మరియు సిపిఎం నేతలపై అక్రమ కేసు నమోదు చేసిన నాటి వైసిపి ప్రభుత్వం.**
- **కేసును కొట్టివేసిన కోర్టు, ఐదుగురిని నిర్దోషులుగా ప్రకటించిన కోర్టు.**



**విజయవాడ సెంట్రల్ , జూలై 26 (మనం న్యూస్):** 2023 సంవత్సరం జూన్ 9న విజయవాడ అజిత్ సింగ్ నగర్ పోలీసులు స్మశాన వాటిక అభివృద్ధికై శాంతియుతంగా ఆందోళన చేస్తున్న సిపిఎం నేతలు, కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసును విచారించి ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ కోర్టు, జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ కేసును కొట్టివేస్తూ,ఐదుగురిని నిర్దోషులుగా ప్రకటిస్తూ తీర్పునిచ్చారు. 2023 సంవత్సరం జూన్ 9వ తేదీన విజయవాడ, అజిత్ సింగ్ నగర్ లోని హిందూ స్మశాన వాటిక అభివృద్ధి చేయాలని, దెబ్బతిన్న రేకుల షెడ్డు పునర్ నిర్మించాలని, దహన సంస్కారాలైనా సక్రమంగా జరుపుకునే అవకాశం కల్పించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో శాంతియుతంగా ధర్నా నిర్వహించారు. దహన సంస్కారాలు నిర్వహించే రేకుల షెడ్డు దెబ్బతిని రేకులన్నీ పోయాయి. వర్షంలోనే దహన సంస్కారాలు చేసుకోవలసిన దుస్థితి ఏర్పడింది. దహన సంస్కారాలకు అటంకం కలుగుతున్నది. అనేక నెలలుగా విజ్ఞప్తులు, ఆందోళనలు చేసినా ఆనాటి వైసిపి ప్రభుత్వం, నగరపాలక సంస్థ ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదు. గత్యంతరం లేక స్మశాన వాటిక వద్ద సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబురావు, సెంట్రల్ సిటీ నాయకులు రమణారావు, దుర్గారావు తదితరుల నేతృత్వంలో ఆందోళన నిర్వహించారు. ఈ నేపథ్యంలో అప్పటి వైసిపి ప్రభుత్వం సిపిఎం నేతలపైన కేసులు నమోదు చేశారు.

## ఏపీఎస్ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తాం

**అవనిగడ్డ జూలై 26(మనం న్యూస్):** ఏపీఎస్ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించుటయే ధ్యేయమని, దానికి అనుగుణంగా సిబ్బంది అందరూ పనిచేయాలని , త్వరలో ప్రారంభం కానున్న మహిళల ఉచిత ప్రయాణ పథకమునకు అనుకూలంగా బస్సులను అన్ని విధాల సంసిద్ధం చేసుకుని ఉండాలని కృష్ణాజిల్లా ప్రజా రవాణా అధికారి కె. వెంకటేశ్వర్లు అవనిగడ్డ డిపోను ఈరోజు సందర్శించి సిబ్బందికి సందేశం ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా బస్సులను ఆగస్టు 15 నుండి ప్రారంభం కానున్న మహిళల ఉచిత ప్రయాణ పథకం లో భాగంగా బస్సుల యొక్క ఫిట్నెస్సు పరిశీలించి, బస్సులో ప్రయాణం చేసి బస్సుల యొక్క సామర్థ్యాన్ని పరిశీలించడం జరిగింది . ఆయనతోపాటు డిపో మేనేజర్ కే. హనుమంతరావు, మెకానికల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం .దివ్య . మరియు ఇతర సూపర్వైజర్లు ఉన్నారు.



## టిడిపికి నాయకుల కంటే కార్యకర్తలే ముఖ్యం

- **ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**



**విస్సన్నపేట, జూలై 26 (మనం న్యూస్):** తిరువూరులో నాలుగుసార్లు తెలుగుదేశం పార్టీ గెలవకపోయినా, పార్టీ కేడర్ ఎక్కడ చెక్కు చెదరలేదు. తెలుగుదేశం పార్టీకి నాయకుల కంటే కార్యకర్తలే ముఖ్యం..వారే పార్టీకి పట్టుకొమ్ములని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. విసన్నపేట పట్టణంలో కాకతీయ కమ్మ సేవా సమితి భవనంలో తెలుగుదేశం పార్టీ విస్సన్న మండల, గ్రామ అధ్యక్షుల, ప్రధాన కార్యదర్శుల ప్రమాణా స్వీకారోత్సవం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, నియోజకవర్గ పరిశీలకులు సుఖాసి శ్రీనివాసరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సభకు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సభాధ్యక్షత వహించారు.ముందుగా నాయకులు ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విస్సన్న పేట మండల పార్టీ అధ్యక్షుడు రాయల సుబ్బారావు తో పాటు ఆ మండల పరిధిలోని 11 గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో ఎంపీ కేశినేని శివనాథ్ సమక్షంలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ప్రమాణం చేయించారు. విస్సన్నపేట మండల పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణా స్వీకారం చేసిన రాయల సుబ్బారావుకి శుభాకాంక్షలు తెలిపారు.

## నియోజకవర్గంలో రూ. 70 లక్షల సిసి రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన



**విజయవాడ సెంట్రల్ , జూలై 26 (మనం న్యూస్)** శనివారం ఉదయం సెంట్రల్ నియోజకవర్గం లోని 28వ డివిజన్ శ్రీనగర్ కాలనీ 4వ లైన్ ఆటో స్టాండ్ ప్రక్కన మరియు 5లైన్ రోడ్ పనులకు సుమారు రు.70 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్ నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సెంట్రల్ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో వేగం గా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి అని, ఏడాది లో 240 కోట్ల తో స్కూల్స్, రోడ్లు, ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్లు, డ్రైనేజీ ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.

## పథకాల కంటే రాష్ట్ర పాలన బాగుండాలి



**అవనిగడ్డ జూలై 26 (మనం న్యూస్):** కొత్త ఎడ్లంక,వీవర్స్ కాలనీ లో పథకాల కంటే రాష్ట్ర పాలన బాగుండాలని మహిళలు స్పష్టం చేశారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందటమే ముఖ్యం అని స్పష్టం చేశారు. అవనిగడ్డ చేనేత కాలనీలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో జరిగింది. చిట్టిబాబు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ హైదరాబాద్ అభివృద్ధి చేసి సైబరాబాద్ నిర్మించిన చంద్రబాబుతోనే అమరావతి, పోలవరం నిర్మాణం సాధ్యమని మహిళలు స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో బట్టు వేరమోహను,వసబట్టిన శ్రీను,రాధాకృష్ణ,లుక్కా శ్రీనివాసరావు పాల్గొన్నారు

## పీ-4 అమలులో రాష్ట్రంలో మొదటి స్థానం సాధించాలి



- **ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**

**అవనిగడ్డ జూలై 26 (మనం న్యూస్):** పీ-4 అమలులో అవనిగడ్డ నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటి స్థానం సాధించాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. శనివారం అవనిగడ్డలోని మండల పరిషత్ కార్యాలయంలో పీ-4 సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ కర్తవ్య నిర్వహణతో ప్రభుత్వ లక్ష్యాలు సాధించాలని పిలుపునిచ్చారు. జవాబుదారీతనం, అవినీతి రహితంగా విధులు నిర్వహించాలన్నారు. దాతల ఔదార్యం చాటి చెప్పటంలో గోప్యత, దాపరికం లేకుండా గౌరవించాలన్నారు. పీ-4 ప్రోగ్రాంలో బంగారు కుటుంబాలకు మార్గదర్శకులుగా నిలిచేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన దాతల స్ఫూర్తిని వ్యాప్తి చేసి లక్ష్య సాధనకు అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీ-4 కార్యక్రమం సామాజిక ఉద్యమంలా సత్ఫలితాలు ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పేదవారి కన్నీరు తుడవటం లక్ష్యంగా ప్రభుత్వ యంత్రాంగంలోని ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో పేదరిక నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, ఎంపీడీఓలు మరియాదేవి, సుధా ప్రవీణ్, తహసీల్దార్లు వీరాంజనేయ ప్రసాద్, సౌజన్య కిరణ్మయి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ఓలు, గ్రామ సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**నందిగామ, జూలై 26 (మనం న్యూస్):** నందిగామ పట్టణం, కాకాని నగర్లోని తన కార్యాలయంలో శనివారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి నియోజకవర్గంలోని 36 మంది లబ్ధిదారులకు 16 లక్షల 30 వేల 815 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందిస్తూ కూటమి ప్రభుత్వం అద్వితీయ కార్యక్రమాలను చేపడుతున్నదని కొనియాడారు.ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని సౌమ్య పేర్కొన్నారు. సీఎం సహాయనిధి ద్వారా అర్హులైన పేదలకు ఆర్థిక సహాయం అందడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగవుతున్నాయని, ముఖ్యంగా వైద్య రంగంలో అందుబాటులో ఉన్న ఈ సేవలు అనేక కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నాయని ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు తమ కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సహాయం వారి జీవితాల్లో కొత్త ఆశలను నింపిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి నియోజకవర్గ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ప్రజల సంక్షేమం కోసం, ముఖ్యంగా పేదల ఆరోగ్య సంరక్షణ కోసం కృషి చేస్తున్న కూటమీ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల గుండెల్లో నిలిచి ఉంటుందని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## అమ్మినేని జ్వాలా ప్రసాద్‌కు ఎమ్మెల్యే అభినంధనలు



**నందిగామ టౌన్, జూలై 26 (మనం న్యూస్):** శనివారం నందిగామ పట్టణం కాకాని నగర్ నందు నందిగామ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా నూతనంగా నియమితులైన అమ్మినేని జ్వాలా ప్రసాద్ ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అమ్మినేని జ్వాలా ప్రసాద్‌కి అభినంధనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవకు కోయ రాంబ్రహ్మం చౌదరి లక్ష రూపాయల విరాళం



**నందిగామ టౌన్, జూలై 26 (మనం న్యూస్)** నందిగామ పట్టణానికి చెందిన కోయ రాంబ్రహ్మం చౌదరి (చిన్న బాబు) సామాజిక సేవలో తన వంతు కృషి చేస్తూ మరోసారి హృదయవంతమైన చర్యకు పూనుకున్నారు. నందిగామలోని గవర్నమెంట్ డివిఆర్ ఏరియా హాస్పిటల్లో షెడ్ల నిర్మాణం కోసం ఆయన శనివారం నాడు ఏపీ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ను ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, లక్ష రూపాయల చెక్కును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య కోయ రాంబ్రహ్మం చౌదరి ఈ ఉదార సహకారాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఆసుపత్రి షెడ్ల నిర్మాణం ద్వారా రోగులకు మెరుగైన సౌకర్యాలు అందుతాయని, ఇటువంటి విరాళాలు సమాజంలో సానుకూల మార్పులకు దోహదపడతాయని ఆమె కొనియాడారు. కోయ రాంబ్రహ్మం చౌదరి గారి ఈ చర్య స్థానిక సమాజానికి ఒక ఆదర్శంగా నిలుస్తుందని, ఇతరులను కూడా సామాజిక సేవలో పాల్గొనేలా ప్రేరేపిస్తుందని ఆమె అన్నారు. కోయ రాంబ్రహ్మం చౌదరి మాట్లాడుతూ, నందిగామ పట్టణ ప్రజల సంక్షేమం కోసం తన వంతు సహకారం అందించడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ఆసుపత్రి సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా స్థానికులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, ఈ చిన్న ప్రయత్నం ద్వారా సమాజానికి ఏదో ఒక విధంగా సహాయపడగలిగితే తనకు ఆనందంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ గవర్నమెంట్ టివిఆర్ ఏరియా హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, స్థానిక కూటమినేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో అగ్ని ప్రమాదం

- **సకాలంలో స్పందించిన కౌన్సిలర్ ఉప్పుతల గోపాలరావు**



**ఇబ్రహీంపట్నం, జూలై 26 (మనం న్యూస్):** ఇబ్రహీంపట్నం కాజీ మన్యంలో అపార్ట్ మెంట్ సమీపంలో ఉన్న ఒక ప్రముఖ కంపెనీ సెల్ ఫోన్ టవర్ లో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదం కారణంగా స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.. సమీపంలో ఉన్న అపార్ట్ మెంట్ వాసులు స్థానిక టిడిపి నాయకులకు సమాచారం అందించడంతో కౌన్సిలర్ ఉప్పుతల గోపాలరావు హుటాహుటిన అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సకాలంలో అగ్నిమాపక వాహనం సంఘటన స్థలానికి చేరుకోవడంతో మంటలు అదుపులోకి వచ్చాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది. ప్రమాదం జరిగిన సమయంలో సకాలంలో స్పందించిన కౌన్సిలర్ ఉప్పుతల గోపాలరావు, అగ్నిమాప అధికారులకు, సిబ్బందికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## శాశ్వత భూ హక్కు కల్పిస్తూ రిజిస్ట్రేషన్ పట్టాలను అందించిన ఎమ్మెల్యే



**విజయవాడ సెంట్రల్ , జూలై 26 (మనం న్యూస్):** శనివారం సింగ్ నగర్ లోని సెంట్రల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 63వ డివిజన్ రాజీవ్ నగర్ లో ఇళ్ల రిజిస్ట్రేషన్ పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి శాశ్వత భూ హక్కు కల్పిస్తూ రిజిస్ట్రేషన్ పట్టాలను ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు లబ్ధిదారులకు శాలువాలు కప్పి పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొండా ఉమా మాట్లాడుతూ అజిత్ సింగ్ నగర్, పాయకాపురం, వాంబే కాలనీ, న్యూ రాజరాజేశ్వరి పేట, రాజీవ్ నగర్ తదితర ప్రాంతాలలో దీర్ఘకాల సమస్యగా ఉన్న ఇళ్ల పట్టాల సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాము అని, శాశ్వత భూహక్కు పట్టాలకు నమోదు చేసుకున్న వారికి ప్రతిరోజు ఇళ్ల పట్టాలను నియోజకవర్గ కార్యాలయంలో అందజేస్తున్నామని తెలిపారు. ఎన్నికలకు ముందు టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇళ్ల రిజిస్ట్రేషన్ పట్టాలు అందజేస్తామని చెప్పామని, మాట నిలబెట్టుకుంటూ వేలాది మందికి శాశ్వత భూహక్కు కల్పిస్తూ పట్టాలు పంపిణీ చేస్తున్నామని, అదేవిధంగా నియోజకవర్గంలో ప్రతి ప్రజా సమస్య పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టామని అన్నారు.

## స్టాండింగ్ కమిటీ సభ్యులతో సమావేశం



**విజయవాడ పశ్చిమ, జూలై 26 (మనం న్యూస్):** విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల మేయర్ చాంబర్లో శనివారం ఉదయం నూతనంగా ఏర్పడిన స్టాండింగ్ కమిటీ సభ్యులతో మేయర్ రాయన భాగ్యలక్ష్మి సమావేశం నిర్వహించారు. ఈ నెల 28 న జరగబోవు స్టాండింగ్ కమిటీ సమావేశం ఎజెండా పై ఈ సమావేశంలో సమీక్షించారు. నూతనంగా ఏర్పడిన స్టాండింగ్ కమిటీ సభ్యులను మేయర్ సన్మానించారు. స్టాండింగ్ కమిటీ సభ్యులందరూ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మరియు మేయర్ రాయన భాగ్యలక్ష్మిను సన్మానించారు. ఈ సమావేశంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు అలంపూర్ విజయలక్ష్మి, మహమ్మద్ రెహానా నహీద్, పుప్పల నరస కుమారి, శీరం శెట్టి పూర్ణచంద్రరావు, షేక్ రహమతున్నీసా, వుద్దంటి సునీత పాల్గొన్నారు.

## కూటమి నేతలతో కలిసి ఎల్‌వోసీ అందజేసిన ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్

**విజయవాడ పశ్చిమ, జూలై 26 (మనం న్యూస్):** ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన ఎల్.ఓ.సి ను (లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాన్ని శనివారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో కూటమి నేతలతో కలిసి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ అందజేశారు. 35 వ డివిజన్ పెజ్జోని పేటకు చెందినఎస్ మల్లీశ్వరి(43) జెయింట్ సెల్ ట్యూమర్ ( కణితి)సమస్యతో బాధపడుతూ గుంటూరు లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. తనకి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలుపగా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ ఎన్డీఏ కార్యాలయంలో ఎల్. ఓ .సీ కొరకు దరఖాస్తు చేశారు. వారికి రూ3 లక్షల ఎల్.ఓ.సీ ను ఎన్డీఏ కూటమినేతల తో కలిసి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ అందజేశారు. త్వరితగతిన ఎల్.ఓ.సి మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## దుర్గ గుడి ఇట దసరా సన్నద్ధ సమావేశం



**విజయవాడ పశ్చిమ, జూలై 26 (మనం న్యూస్):** సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 02 వరకు 11 రోజులు జరిగే కనక దుర్గమ్మ దసరా మహోత్సవాలు సందర్భంగా ఏర్పాట్లు గురించి ఎన్. టి. ఆర్. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ నెల 29న జరిగే దసరా మొదటి సమన్వయ సమావేశంనకు కార్యాచరణ సమావేశాన్ని శనివారం నాడు ఇంద్రకీలాద్రి పైన నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె.శీనానాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో గత దసరా ఉత్సవాల తీరు తెన్నులు, భక్తుల ఏర్పాట్లు, భక్తుల సంతృప్తి గురించి చర్చించారు. ఈ సమావేశం లో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, అసిస్టెంట్ కమిషనర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.